# టిసిసి తోట కోల్డ్ సెల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



## కార్మికుడికి రూ.20 లక్షల నష్టపరిహారం అందించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్

**మనోహరాబాద్, ఏప్రిల్ 10 సిరి న్యూస్**

మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గాయపడిన కార్మికుడి రూ. 20 లక్షలు యాజమాన్యంనష్టపరిహారం చెల్లించాలని, పరిశ్రమ యాజమాన్యంపైప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు అధ్యక్షుడు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమలో పనులు చేసే మనోహరాబాద్‌కు చెందిన జస్వంత్ ఫిబ్రవరి 19న పరిశ్రమలో విధులు కొనసాగిస్తున్న తరుణంలో ప్రమాదం జరిగి చేతివేళ్లు కోల్పోవడం జరిగిందనిఆయన తెలిపారు. గురువారంకార్మికుని ఇంటికివచ్చిన మహేందర్ రెడ్డి కార్మికుడిని పరామర్శించి మాట్లాడారు. కార్మికునికి ప్రమాదం జరిగిన వెంటనే యాజమాన్యం హుటా హుటిన హాస్పిటల్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించకుండా హాస్పిటల్‌యాజమాన్యంతో కుమ్మక్కై నామమాత్రంగా వైద్యం చేయించి బలవంతంగా డిశ్చార్జ్ చేయించి ఇంటికి తరలించడం జరిగిందని ఆయన అన్నారు. బాల కార్మికుడు అని తెలిసి కూడా పరిశ్రమలో పనిచేయించుకొన్న టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అనుభవం లేకున్నా పరిశ్రమలో యంత్రం వద్ద పని చేయించి చేతి వేళ్ళు కోల్పోవడానికి కారణమైన యాజమాన్యంపై జిల్లా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే యాజమాన్యం కార్మికుడికి మెరుగైన వైద్యాన్ని అందించి,కార్మికుడికి నష్ట పరిహారం అందించే విధంగా లేబర్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు . కంపెనీలో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బాల కార్మికుల చేత పని చేయించిన టిసిసి తోట కోల్డ్ సేల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించి చైల్డ్ లేబర్ అధికారులు యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కంపెనీ ముందు పెద్ద ఎత్తున సిఐటియూ ఆధ్వర్యంలో కంపెనీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

# ఐమాస్ట్ లైట్లు పునరుద్ధరించాలి

## ఎంపిడివోకు వినతి పత్రం

**కౌడిపల్లి, ఏప్రిల్ 10 సిరి న్యూస్**



మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఐమాస్ట్ దీపాలు వెలగడం లేదని ఎంపిడివో గురువారం రోజున వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా మెదక్- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఐమాస్ట్ దీపాలు వెలగక పోవడంతో రాత్రి రహదారిపై ప్రమాదాలు, దొంగతనాలు జరుగుతున్నాయని దీనితో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. త్వరగా సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో ముఖేష్ , సంజీవ్ ,జక్కి బాయ్ పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలి

## మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్

**కౌడిపల్లి, ఏప్రిల్ 10 సిరి న్యూస్**



రైతులు ధాన్యంలో తేమశాతం 17 ఉండేలా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని మండల వ్యవసా య అధికారిని స్వప్న జాదవ్ సూచించారు. గురువారం మండల పరిధి వెల్మకన్న గ్రామంలో వరికోసే పంట పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించారు. దీనిలో భాగంగా హార్వెస్టర్ డ్రైవర్ కు ఆర్పిఎం 18-20 ఉండేలాగా చూడాలని, బ్లోయార్ ఆన్‌లో ఉంచాలని, బి 2 గేర్ లో హార్వెస్టర్ నడపాలని హార్వెస్టర్ డ్రైవర్కు సూచించారు. రైతులకు తేమ శాతం 17 ఉండేలాచూసుకోవాలని,కోత సమయంలో తీసుకోవలసినజాగ్రత్తలగురించి రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న , ఏ ఈ ఓ సాహితి, రైతులు పాల్గొన్నారు.ద

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

## పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామిరెడ్డి

**శివంపేట్, ఏప్రిల్ 10 (సిరి న్యూస్)**




శివంపేట్ మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా , ఉసిరికపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి గౌడ్, సత్య గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, వరాల గణేష్, ఆలీ, భీమ్లా తండా, దుర్గ నాయక్, మహేష్, పంచాయతీ కార్యదర్శి సుష్మ, పాంబండ మాజీ సర్పంచ్ శివులు, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గా నాయక్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

**దుబ్బాక, ఏప్రిల్ 10 సిరి న్యూస్**



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పైన 5 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల పైన భారాలు మోపుతూ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.

# పిడుగుపాటుకు గేదె మృతి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 10 (సిరి న్యూస్)**

మనూర్ మండలం డవ్వూర్ గ్రామ శివారులో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పిడుగు చెట్టు పైన పడడంతో ఆ చెట్టుకిందనే కట్టి వేసిన డోవూరు. గ్రామానికి చెందిన భోజిరెడ్డికి చెందిన గేదె అక్కడికి అక్కడే మృతి చెందింది సంఘటన చోటు చేసుకుంది. దీని ధర 80 వేలుఉంటుందని గేదె యజమాని తెలిపారు. గేదెపాలను అమ్ముకొని జీవిస్తున్నామని ప్రభుత్వం ఆదుకోవాలనిభోజిరెడ్డి కోరారు.

# పిడుగుపాటుకు విద్యార్థి మృతి

**సంగారెడ్డి, ఏప్రిల్ 10( సిరి న్యూస్ )**

అకాల వర్షాల వల్ల పిడుగుపాటుకు గురై కాలేజీ విద్యార్థి మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో కొండాపూర్ మండలంగంగారం గ్రామానికి చెందిన సంతోష్(17) మృతి చెందారు. కళాశాలకు వెళ్లి వస్తుండగా భారీ వర్షం పడటంతో సంతోష్ చెట్టుకిందకు వెళ్లగా.. ఆ సమయంలో పిడుగుపడి విద్యార్థి అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.